# ప్రజాశక్తి


శనివారం 3 మే 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



బటన్ నొక్కి పనులను ప్రారంభిస్తున్న ప్రధాన మంత్రి మోడీ, చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని; సభకు హాజరైన ప్రజలు

# రాజధాని పనులకు శ్రీకారం

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర రాజధాని అమరావతిలో రూ.49 వేల కోట్ల అంచనాతో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదిక నుండి స్విచ్ ఆన్ చేసి పనులను ప్రారంభించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రూ. 58 వేల కోట్లతో చేపట్టిన పలు ప్రాజెక్టుల పనులకు ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటిలో భాగంగా కృష్ణాజిల్లా నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి పరీక్షా కేంద్రం పనులకూ శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా జరిగిన సభలో మోడీ మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం అండగా ఉంటుందన్నారు. 'అమరావతి అనేది సంప్రదాయం, పురోగతి కలిసి నడిచే భూమి, దాని బౌద్ధ వారసత్వం, శాంతి.. అభివద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే శక్తి రెండింటినీ స్వీకరిస్తుంది" అని వ్యాఖ్యానించారు. అమరావతి 'స్వర్ణాంధ్ర' దార్శనికతకు శక్తినిస్తుందన్నారు. 'అమరావతి కేవలం ఒక నగరం కాదు... అది ఒక శక్తి, అది ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చే బలం, శక్తి" అని మోడీ తెలుగులో వ్యాఖ్యానించారు. గుల్లలమోదలో క్షిపణి పరీక్షా కేంద్రం ఏర్పాటు ద్వారా రక్షణ రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు.



సభా వేదిక వద్ద పిఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి కొల్లు



ఫైలాన్

'నా రాజధాని' అని అందరూ గర్వించాలి : సిఎం చంద్రబాబు

సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'ఇది నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, 5 కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అని అభివర్ణించారు. గత 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించామన్నారు. తిరిగి ప్రధాని మోడీతో అమరావతి పనులను తిరిగి ప్రారంభించామన్నారు. పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచ స్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉండబోతోందన్నారు. (మిగతా 2లో)

## వర్చువల్‌గా క్షిపణి కేంద్రం పనులు ప్రారంభం



**ప్రజాశక్తి-నాగాయలంక :** కృష్ణాజిల్లా నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి పరీక్షా కేంద్రం నిర్మాణ పనులను శుక్రవారం అమరావతి నుంచి ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా ఉదయం 7.30 గంటలకు గుల్లలమోదలోని క్షిపణి ప్రయోగ కేంద్రాన్ని డిఆర్‌డిఒ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ సందర్శించి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ప్రాజెక్టు మేనేజర్ కల్నల్ సమీర్ శర్మతో చర్చించారు. అనంతరం రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్లారు. ఆయనతోపాటు డిఆర్‌డిఒ డైరెక్టర్ చోబేతోపాటు 20 మంది అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గుల్లలమోద గ్రామానికి చెందిన 200 మంది ప్రజలను ప్రత్యేక అనుమతులతో ఆహ్వానించారు. ఈ ప్రాజెక్టు గురించి కల్నల్ సమీర్ శర్మ గ్రామస్థులకు వివరించారు. గుల్లలమోదలో శంకుస్థాపన చేసిన కేంద్రాన్ని ఇక నుండి నవదుర్గ మిస్సైల్ టెస్టింగ్ రేంజ్‌గా వ్యవహరించనున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారని కల్నల్ శర్మ వెల్లడించారు. గుల్లలమోదలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికారి పి.సాయిబాబు, ఆర్‌డిఒ కె.స్వాతి, తహశీల్దార్ ఎం.హరనాథ్ పాల్గొన్నారు.

## ప్రధానికి స్వాగతం, వీడ్కోలు

**ప్రజాశక్తి-గన్నవరం**

రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం మధ్యాహ్నం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం లభించింది. తిరువనంతపురం నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మధ్యాహ్నం 2.50 గంటలకు ఇక్కడికి వచ్చారు. ప్రధాని మోడీకి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకష్ణంరాజు, మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, ఎంపిలు కేశినేని శివనాథ్ (చిన్ని), వల్లభనేని బాలశౌరి, సిఎం రమేష్, కృష్ణ ప్రసాద్ తెన్నేటి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఇంకా ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు యార్లగడ్డ వెంకట్రావు, సుజనా చౌదరి, పంచుమర్తి అనురాధ, సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, కామినేని శ్రీనివాసరావు, (మిగతా 2లో)



ప్రధాని నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు

## ప్రయాణీకుల కష్టాలు !

- గ్రామీణ ప్రాంత సర్వీసులు రద్దు
- బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు
- ప్రధాని సభకు ఆర్‌టిసి సర్వీసులు
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి 250 బస్సులు కేటాయింపు



విజయవాడ బస్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికులు

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ**

అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ప్రధాని సభకు కృష్ణాజిల్లా నుంచి 150, ఎన్‌టిఆర్ జిల్లా నుంచి 100 సర్వీసులు కేటాయించడంతో సాధారణ ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎక్కువగా గ్రామీణ సర్వీసులను రద్దు చేయడంతో ఆయా రూట్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీన్ని ఆసరా చేసుకుని ఆటో ఛార్జీలను ఒక్కసారిగా పెంచారు. గత్యంతరం లేక ఆటోలపైనే ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకున్నారు.

మచిలీపట్నం నుంచి పెడన మండలంలోని వడ్లమన్నాడు, కొంగనచర్ల, గుర్విందగుంట, మర్రిగుంట, చేవేంద్ర, చెన్నూరు, ముదినేపల్లి మండలం చేవూరు, సింగరాయపాలెం తదితర 30 గ్రామాలకు శుక్రవారం బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. మచిలీపట్నం- ఉప్పలకల్వగుంట్ల, మచిలీపట్నం - సింగరాయపాలెం రూట్లలో తిరిగే రెండు ఆర్టీసీ బస్సులను అమరావతికి పంపారు. ఈ రూటులో ఉన్న రెండు బస్సులు రోజువారీ ఏడు ట్రిప్పులు ప్రయాణీకులను చేరవేసేవి. ఈ సర్వీసులు మొత్తం రద్దు కావడంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయించారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్న రోజుల్లో వడ్లమన్నాడు నుంచి కొంగనచర్లకు రూ. 20, చేవెంద్రకు రూ. 30 ఆటోలకు ఛార్జీ ప్రయాణీకుల నుంచి వసూలు చేశారు. ఆర్టీసీ బస్సులు రద్దవ్వడంతో రూ. 40 నుంచి రూ. 50కు వసూలు చేశారు. సమస్య ఈ ఒక్కరూటులోనే కాదు.. మచిలీపట్నం డిపో నుంచి 27, మిగిలిన అవనిగడ్డ, గుడివాడ, ఉయ్యూరు, గన్నవరం డిపోల నుంచి మరో 127 బస్సులను అమరావతికి తరలించారు. ఈ రూట్లలోని ప్రయాణీకులందరూ ఇదే సమస్యను ఎదుర్కొన్నారు. కృష్ణాజిల్లాలోని బందరు, అవనిగడ్డ, గుడివాడ, ఉయ్యూరు, గన్నవరం డిపోల్లో 411 బస్సులు (మిగతా 2లో)

### మొదటిపేజీ తరువాయి

## రాజధాని పనులకు శ్రీకారం

ఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తామన్నారు. ఎక్స్ ఎల్ ఆర్ఐ బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అమరావతి రైతులు గత ఐదేళ్లుగా సాగించిన ధర్మ పోరాటంలో విజయం సాదించారన్నారు. రైతులు అలుపు లేకుండా చేసిన పోరాటం చారిత్రాత్మకమైందన్నారు. రాజధాని రైతులు చేసిన త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఎటువంటి స్వార్ధం లేకుండా అమరావతి రైతులు చేసిన త్యాగం వెలకట్టలేనిదన్నారు. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానుల్లో అమరావతి ఒకటిగా నిర్మించాలనే లక్ష్యంతో 2014-19లోనే రూ. 41 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించి, దాదాపు రూ.9 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారన్నారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదన్నారు. ఇక మనకు తిరుగులేదు...అమరావతి అన్ స్టాపబుల్! అని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు భూపతిరాజు శ్రీనివాస వర్మ, రామ్మోహననాయుడు,. పెమ్మసాని చంద్రశేఖర్, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, తాడికొండ ఎంఎల్ఎ తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి స్వాగతం, వీడ్కోలు

విష్ణుకుమార్ రాజు, సిహెచ్.ఆదినారాయణ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కష్ణా జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ, కష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విమానాశ్రయం నుంచి ప్రధాని హెలికాప్టర్‌లో వెలగపూడి వెళ్లారు.

**ఘనంగా వీడ్కోలు**

అమరావతిలో రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించి తిరుగు ప్రయాణమైన ప్రధాని మోడీకి గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. సాయంత్రం 6.07 గంటలకు ప్రధాని అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం 6.44 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు. అనంతరం సిఎం చంద్రబాబు రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన స్వగృహానికి వెళ్లారు.

## టీమ్ ఎన్‌టిఆర్‌కు కలెక్టర్ లక్ష్మీశ అభినందన

**ప్రజాశక్తి - విజయవాడ :** రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టీమ్ ఎన్‌టీఆర్ చేసిన కషి అభినందనీయమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లాతోపాటు



రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చిన వారు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది పడకుండా విజయవాడలో ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసిన ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, తాగునీరు వంటి వాటిని ఏర్పాటు చేశారు. అలాగే వేసవి నేపథ్యంలో ప్రత్యేకంగా తాగునీరు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటుచేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని (సీసీసీ) నుండి వివిధ శాఖల అధికారులు నిత్యం క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ సైతం కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నిరంతరం పరిస్థితిని సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలు చేశారు.

## జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

**విజయవాడ అర్బన్ :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులను రెన్యువల్ చేయడం కాకుండా కొత్త కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ల రెన్యువల్ గడువు ఈ ఏడాది మే ఆఖరుతో పూర్తవుతోందని తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా రెన్యువల్ చేస్తున్నందున కొత్త వారికి అవకాశం లేకుండా పోతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కొత్త కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇప్పటికే మార్చి 31వ తేదీతో హెల్త్ కార్డుల గడువు ముగిసినందున వెంటనే రెన్యువల్ చేసుకునేందుకు అవకావం కల్పిస్తూ జిఒ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాజధానిలో భారీ అగ్ని ప్రమాదం

**ప్రజాశక్తి - తుళ్లూరు**

రాజధాని అమరావతిలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్రధాని మోడీ రాజధాని నిర్మాణ పనుల ప్రారంభానికి వచ్చిన సమయంలో సంఘటన జరగడంతో అధికారులు ఉరుకులు పరుగులు పెట్టాల్సి వచ్చింది. మందడం టిడ్కో గృహ సముదాయాలకు ఉత్తరం వైపు సీడ్ యాక్సెస్ రహదారికి సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎల్ అండ్ టి సంస్థ కు చెందిన పైపులు దగ్ధమయ్యాయి. రాజధాని నిర్మాణంలో వినియోగించే నిమిత్తం నిల్వ ఉంచిన పైపులు కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీస్, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లారు. డిఎస్పీ మురళీ కృష్ణ, తహశీల్దార్ సుజాత ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది 11 ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పివేశారు. అగ్ని ప్రమాదానికి కారణాలపై విచారణ చేపట్టారు. నిజంగా అగ్నిప్రమాదమేనా.. లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తగులబెట్టారా.. అన్న కోణంలో విచారిస్తున్నారు.

## ప్రయాణీకుల కష్టాలు

రోజువారీ ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. 63 శాతంపైగా సగటు ఆక్యుఫెన్సీ ఉంటోంది. బందరు, అవనిగడ్డ డిపోల్లోని నాన్‌స్టాప్ సర్వీసులను యదాతథంగా కొనసాగించారు. గ్రామీణ సర్వీసులు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసు బస్సులను అమరావతికి పంపారు. దీంతో గ్రామీణ రూట్లలో బస్సుల కోసం ప్రయాణీకులు అవస్తలు పడ్డారు. ఆటోలకు అధిక ఛార్జిలు చెల్లించి, ప్రత్యేక ఆటోలను మాట్లాడుకుని గమ్యస్థానాలకు చేరుకున్నారు. ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ఆటోలకు అధనంగా చెల్లించడం భారంగా మారిందని ప్రయాణీకులు వాపోయారు.

విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ నుంచి గ్రామీణ ప్రాంతాలకు, ఇతర సుదూరు ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రవాణా సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లా కేంద్రమైన బాపట్లకు వెళ్లాల్సిన మధు అనే ప్రయాణికుడు మధ్యాహ్నం వంటి గంట నుంచి రెండు వరకు బస్‌స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ పై బస్సు కోసం ఎదురు చూస్తూనే ఉన్నా.. సర్వీసు రాలేదని, ఒక వైపు ఆకలవుతుంది....సర్వీసు బస్సు అందుబాటులో లేదని, ఏమి ప్రధాని సభో కానీ...ప్రయాణికులతో ఇట్లా ఆటలాడుకుంటే ఎలాగంటూ ప్రజాశక్తి ఎదుట వ్యక్తం చేశారు. అలాగే విజయవాడ-రేపల్లె కరకట్ట సర్వీసు కోసం గంటల తరబడి ఉన్నామని, మధ్యాహ్నం అయినా లేదని, ఎప్పుడు వస్తుందో...తాము ఎప్పుడు వెళ్తామో తెలియకుండా ఉందని రేపల్లెకు వెళ్లాల్సిన పలువురు మహిళలు వ్యక్తం చేశారు. ఇదే రీతిలో బస్‌స్టేషన్‌లో ప్రతి ప్లాట్‌పారమ్‌పై ప్రయాణికులు ఆర్టీసి బస్సుల కోసం ఎదురు చూడక తప్పలేదు. అయితే ఎన్‌టిఆర్ జిల్లా నుంచి రాజధాని అమరావతికి జనాలను తరలించేందుకు ఎన్‌టిఆర్ జిల్లా నుంచి 100 ఆర్టీసి సర్వీసులను పంపించినట్లు డిప్యూటీ సిటిఎం జాన్ సుధాకర్ ప్రజాశక్తికి వివరించారు. జిల్లాలోని ఎనిమిది డిపోలుండగా, విజయవాడ సిటీలోని నాలుగు డిపోలతో పాటు రూరల్ పరిధిలోని మిగిలిన నాలుగు డిపోల నుంచి కూడా ఆర్టీసి సర్వీసులను ప్రధాని మోడీ సభకు జనాలను తరలించేందుకు సర్వీసులను పంపించారు. దీంతో సరైన రవాణా సదుపాయం అందుబాటులో లేక ప్రయాణికులు రోజంతా ఇబ్బందులు పడక తప్పలేదు.“ వెంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు” అమరావతి సభకు రాష్ట్ర వ్యాప్తంగా జనాలను తరలించి సభను విజయవంతం చేయాలని ఆర్టీసి యాజమాన్యాన్ని సదరు రవాణా మంత్రి, కూటమి ప్రభుత్వం ఆదేశించిందో లేదో...వెంటనే ప్రతి డిపో నుంచి ఆర్టీసి సర్వీసులను అధికారులు పంపించారు. ఆయా డిపోల పరిధిలో రోజు వారీ ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యామ్నాయంగా అదనపు సర్వీసులున్నాయా, లేవా...అమరావతి సభకు సర్వీసులను పంపిస్తే జిల్లాలోని సగటు ప్రయాణికుడికి ఎదురయ్యే ఇబ్బందులను కనీసంగా పరిగణలోకి తీసుకోకుండా...“ప్రభుత్వం ఆదేశించింది...తాము అమలు చేశామన్న” రీతిలో అధికారుల వైఖరితో ...ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇప్పటికే జిల్లాలో ఖండనయిన 200 ఆర్టీసి సర్వీసుల స్థానంలో కొత్త సర్వీసులను పూర్తి స్తాయిలో భర్తీ చేయకపోగా, రన్నింగ్‌లో ఉన్న వాటికి కూడా సరైన మరమ్మతులు, నిర్వహణ లేక వాటిల్లో సగానికి సగం రోడ్డు మీదకొస్తే ఎక్కడ అగుతాయో అన్న రీతిలో సర్వీసుల పరిస్తితి తయారయిందని స్వయంగా సంస్థలోని ఉద్యోగులు బహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అసలే సర్వీసులు కొరతగా ఉన్న పరిస్థితుల్లో ...100కు పైగా సర్వీసులను సభకు పంపించడంతో ఇటు సిటీలో, రూరల్ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఎండలకు తీవ్ర అవస్థలు పడక తప్పలేదు.

## ప్రధాని సభ హైలైట్స్

ప్రజాశక్తి -తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభించడానికి ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం రాజధాని అమరావతికి వచ్చారు. వెలగపూడిలోని సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. అమరావతి రైతులు పాల్గొన్నారు.

- మోడీ సభకు తరలిరావాలని కోరుతూ రాజధాని గ్రామం తుళ్లూరులో రైతులు,రైతు కూలీలు ర్యాలీ జరిపారు.
- ఉదయం 9 గంటల నుంచి ప్రజలు సభ వద్దకు రావడం ప్రారంభమైంది.
- ప్రధాని మోడీ గం3.53 నిమిషాలకు వేదిక పైకి వచ్చారు. హెలి ప్యాడ్ వద్ద సిఎం,గవర్నర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.
- పధాని రాకకు ముందు ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి.
- గవర్నార్ అబ్దుల్ నజీర్ సభలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రసంగం చేయలేదు.
- నాయకులు అందరూ సగం తెలుగు, సగం ఇంగ్లీషులో ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు, ఇంగ్లీషుతో పాటు ఒక నిమిషం పాటు హిందీలో మాట్లాడారు. మోడీ తెలుగు, హిందీలో మాట్లాడారు.
- చంద్రబాబు ప్రసంగించేందుకు సిద్ధం కాగానే టిడిపి కార్యకర్తలు, రైతులు లేచి నిలబడి ఆకుపచ్చని కండువాలని చేతులతో తిప్పుతూ ‘జై అమరావతి’ అంటూ నినాదాలు చేశారు. కొంతమంది జై భారత్ మాతాకి అంటూ త్రివర్ణ పతకాలను గాలిలోకి ఊపారు.
- చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేష్ తమ ప్రసంగాల్లో రాజధాని అమరావతి ఉద్యమం గురించి, ప్రధానంగా మహిళా రైతులు దీర్ఘకాలం పాటు సాగించిన పోరాటం మరువలేనిదని కొనియాడారు.
- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌ను మోడీ వేదికపై కరచాలనం చేసుకున్నారు. దీంతో శ్రావణ్ కుమార్ అభిమానులు సంతోషంతో కేకలు వేశారు.
- పవన్ కళ్యాణ్ తన ప్రసంగంలో రాజధాని నిర్మాణానికి రైతులు 11 వేల ఎకరాలు ఇచ్చారని చెప్పి పొరపాటు గ్రహించి 33 వేల ఎకరాలని సరిచేసుకున్నారు.
- చంద్రబాబు మద్దతుతో కేంద్రం లోని ఎన్డీయే పాలన సాగిస్తోందని, దీంతో ఈ దఫా రాజధాని అమరావతి నిర్మాణానికి మోడీ వరాలు కురిపిస్తారని అనుకుంటే నిరాశ తప్పలేదని కొందరు రైతులు వాపోయారు.
- పోలీసుల మితిమీరిన ఆంక్షలతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అడుగడుగా బారికేడ్లు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. వేదిక వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది తీసుకెళ్తున్న ఆహార ప్యాకెట్లను సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. జేబుల్లో పెన్నులను సైతం సభలోకి తీసుకెళ్లేందుకు అనుమతించలేదు.
- ప్రధాని మోడి ప్రసంగించక ముందే సభకు వచ్చినవారు ఇంటిదారి పట్టారు. సభ నుంచి వెలుతున్న కొంతమందిని పోలీసులు వెళ్లకుండా అడ్డుకున్నారు.



## విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ప్రారంభం

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**

మచిలీపట్నం చెమ్మనగిరిపేట శివాలయం సమీపంలో ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిసిపిడిసిఎల్ ) జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎం.సత్యానందం విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. విద్యుత్ శాఖ డిఇలు, ఎఇలు, పలువురు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



గుడివాడలో...

# అమరావతికి తరలివెళ్లిన కూటమి శ్రేణులు

**ప్రజాశక్తి-గన్నవరం** : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు గన్నవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో వేలాదిగా తరలి వెళ్లారు. గన్నవరం ఉంగుటూరు బాపులపాడు విజయవాడ రూరల్ మండలం నుంచి బస్సుల్లో అంగన్వాడి కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలను తీసుకువెళ్లారు. పంచాయతీ అధికారులు బస్సులను దగ్గర నుండి పంపించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** :అవనిగడ్డ నుండి అమరావతికి కూటమి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ప్రజలను తరలించేందుకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సులను, ప్రైవేట్ పాఠశాలల బస్సులను ఏర్పాటు చేయడంతో నియోజకవర్గ నలుమూలల నుండి సెంటర్కు వారి వారి వాహనాలతో తరలిరాగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రాం నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. బస్సులలో తరలి వెళు న్న వారికి భోజనాలు వాటర్ బాటిళ్ల అల్పాహారం ప్యాకెట్లు అందజేశారు. శీలం అశ్విని కుమార్, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, డి సి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య పాల్గొన్నారు **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండల కేంద్రంలో గుడ్లవల్లేరు లో ఎంపీడీవో టి. విజయసారథి గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి, మండల టిడిపి నాయకులు చిట్టిబాబు, వల్లభనేని వెంకట్రావు, జంగం మోహన్ రావు జండా ఊపి బస్సును ప్రారంభించారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : మచిలీపట్టణం నియోజక వర్గం పరిధిలోని సుల్తానగరం గ్రామంలో బస్సులను టిడిపి నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. తెలుగు రైతు అధ్యక్షులు గోపుసత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మెన్ కుంచె దుర్గాప్రసాద్ , క్లస్టర్ ఇంచార్జిలు కాగిత వెంకటేశ్వర రావు,లంకె శేషగిరి, తలరి సోమశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : తోట్లవల్లూరు నుండి శుక్రవారం బస్సులలో ప్రజలు భారీగా తరలి వెళ్లారు. బద్రిరాజుపాలెం గ్రామంలో టిడిపి నాయకుడు పండు స్వామి ఆధ్వర్యంలో జనాలను భారీగా తరలించారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ నియోజకవర్గం నుంచి బయలుదేరిన బస్సులకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి జెండాను ఊపి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. గుడివాడ జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, నాయకులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరులో...


అవనిగడ్డలో...


బందరులో...



## మహిళపై కత్తితో దాడి

- చికిత్స పొందుతూ మృతి


దుర్గ స్రవంతి (ఫైల్)

**ప్రజాశక్తి- నందిగామ** : నందిగామ పట్టణంలో వివాహిత మల్లెల దుర్గాస్రవంతి (38) వివాహితపై ఒక వ్యక్తి కత్తితో విచక్షణరహితంగా దాడి చేసి హతమార్చాడు. నందిగామ రైతుపేట ఎన్ఎస్పీ కాల్వ కట్ట వద్ద ఆమె అద్దెకు ఉంటోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లెల దుర్గ స్రవంతి భర్త తో విడిపోయి గత కొంతకాలంగా దూరంగా వుంటుంది. కుమారుడు ఆసీస్ తో కలిసి ఆమె కోదాడ వెళ్లి గురువారం రాత్రి వచ్చింది. తల్లిని ఇంటి వద్ద దింపేసి ఆసిస్ బయటికి వెళ్లాడు. అదే సమయంలో ఆమెకు తెలిసిన స్థానిక బీసీకాలనీకి చెందిన అచ్చి పెద్దబాబు వచ్చి ఆమెతో వాగ్వాదానికి దిగాడు. దీంతో ఆమె వెంటనే కుమారుడికి ఫోన్ చేసి పెద్దబాబు అంకుల్ వచ్చి గొడవ చేస్తున్నాడని, అత్యవసరంగా రావాలని కోరింది. ఇంతలో ఆమెను ఇంట్లో నుంచి బయటికి తీసుకొచ్చి పెద్దబాబు కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. కుమారుడు వచ్చి దగ్గరికి వెళ్లేందుకు ప్రయత్నించగా కత్తి చూపించి బెదిరించి నిందితుడు పరారయ్యాడు. అనంతరం తీవ్రగాయాలైన దుర్గాస్రవంతిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్రవంతి చేర్పించారు. ఆమె శరీరంపై 20 చోట్ల కత్తి పోటు గాయాలున్నాయని వైద్యులు డా. స్వర్ణ లత తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. అక్కడ ఓ ప్రైవేటు ఆస్పత్రి సమీపంలో మతి చెందినట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు. ఎస్సై సంఘటనా స్థలాన్ని పరిశీ లించి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు కార ణాలు ఇంకా తెలియరాలేదు. సంఘటనా స్థలంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీస్తున్నామని పోలీసులు తెలిపారు.


కిట్లు అందించిన దృశ్యం

## విద్యార్థులకు ఎంఆర్ కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : మచిలీపట్నం చిలకలపూడి హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులకు ఈ కిట్లు ఎంతగానో ఉపయోగ పడతయన్నారు. విద్యార్థుల అభివద్ధికి ఉద్దేశించిన ఈ కిట్లు విజ్ఞానం, సాంకేతికత దోహదప డతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ఏడుకొండలు , జిల్లా ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సుభాన్, ఎన్ ఐ ఈ పి డి, టెక్నికల్ అసైన్‌మెంట్ నిపుణులు రాకేష్, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# సమ్మెట ప్రసాద్ సేవలు అభినందనీయం



**ప్రజాశక్తి-అవనిగడ్డ** : ఆప్త వ్యవస్థాపక అధ్యక్షులు సమ్మెట ప్రసాద్ సేవలు ఆదర్శనీయం అభినందనీయమని పలువురు కొనియాడారు. శుక్రవారం ఆయన అవనిగడ్డకు విచ్చేసిన సందర్భంగా నవజీవన విద్యాసంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ విద్యాసంస్థల అధినేతలతో కలిసి ప్రముఖ సామాజి సేవకులు న్యాయవాది విద్యావేత్త కొండవీటి ఈశ్వరరావు, నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు సమ్మెట ప్రసాద్ ను ఘనంకా సన్మానించారు. సమాజ వికాసం విద్యతోనే సాధ్యమని అమెరికన్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్ స్థాపించి ఎందరో విద్యార్థుల ఉన్నతికి బంగారు బాటలు వేశారని ఈ సమావేశంలో పలువురు వక్తలు కొనియాడారు. నేషనల్ యూనియన్ ఫర్ జర్నలిస్ట్( ఇండియా) న్యూఢిల్లీ సంఘ నాయకులు పడే ప్రభాకర్, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నేతలు బి శివనాగరాజు, సునీల్ పట్నాయక్ పాల్గొన్నారు.

## పిఎంకు బుద్ధప్రసాద్ ధన్యవాదాలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహానగర నిర్మాణ పనులను పున: ప్రారంభించేందుకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి సభా ప్రాంగణం వద్ద అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని మోడీకి బుద్ధ ప్రసాదను పరిచయం చేశారు.

ఈ సందర్భంగా నాగా యలంక మండలం గుల్లలమోదలో క్షిపణిపరీక్ష కేంద్రానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన శుభ సందర్భంగా ఆయనకు, సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇరువురి అరెస్టు

**ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్** : ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ కె వి సుధాకర్ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పోతేపల్లి గ్రామంలో బహిరంగ మద్యపానం చేస్తున్న ఇరువురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామ శేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన



**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : వక్ఫ్ సవరణ చట్టం వ్యతిరేకంగా శుక్రవారం వివిధ మస్జిద్‌ల బయట ముస్లింలు శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. మచిలీపట్నం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో.ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచన మేరకు వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ యాక్ట్ కి నిరసనగా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు మానవ హారంగా నిలబడి నిరసన తెలిపారు. మానవహారాలను ఉద్దేశించి జేఏసీ నాయకులు ఫిరోజ్ మాట్లాడుతూ ఎండోమెంట్ చట్టం ద్వారా ముస్లింల ఆస్తులను ప్రభుత్వం లాక్కోవడానికి చూడడం దారుణం అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నియంతత్వ పోకడల కారణంగా ముస్లింలకు అన్యాయం జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వం అమాన వీయ, రాజ్యాంగ విరుద్ధంగా పార్లమెంటు ద్వారా తీసుకువచ్చిన వక్ఫ్ అమెండ్మెంట్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా నినాదాలు అన్నారు.

# బతుకుదెరువుకు పయనం



**ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : బతుకు తెరువు కోసం నేటికీ గ్రామాలు వలస వెళుతున్న పరిస్థితులు ఆర్థిక అసమానతలతో కూడిన ప్రజల జీవన విధానానికి అద్దంపడుతున్నాయి. ఉన్న ఊరిలో పనులు లేక జీవనోపాధి కోసం మూటముల్లే సర్దుకుని పల్లెలు వలస బాటపడుతున్నారు. మచిలీపట్నం రైల్వేస్టేషన్‌కి బందరు రూరల్ మండలం చిన్నాపురం, గుండు పాలెం గ్రామాలకు చెందిన 50 మంది వ్యవసాయ కార్మికులు శ్రీకాళహస్తి ప్రాంతానికి వరినాట్లు కోసం కుటుంబాల కుటుంబాలతో సహా వెళుతున్నారు. ఈ బందానికి నాయకత్వం వహిస్తున్న బోలెం బుజ్జి మాట్లాడుతూ వరి నాట్ల కోసం ఎకరానికి 5000 రూపాయలు వరకు బిల్ మగతగా ఇస్తారని, ఇక్కడ నుంచి ఒక నెల రోజులు పాట పాటు పనులు ఉంటాయని తెలిపారు. గుండు పాలెం గ్రామానికి చెందిన తిరుమల శెట్టి వీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఊళ్ళో పనులు ఏమీ లేక ఖాళీగా ఉంటున్నామని, రేపు మళ్లీ బళ్ళు పెడితే పిల్లలకు బోలెడన్ని డబ్బులు ఫీజులు కట్టాలని, అందుకనే కుటుంబంతో సహా పనులు కోసం వలస వెళుతున్నట్లు చెప్పాడు.

# మెగా డిఎస్‌సి స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలకు దరఖాస్తులు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** క్రీడాకారులు ముప్పై ఏళ్ల కలను కూటమి ప్రభుత్వం నేడు సాకారం చేసిందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఏపీలో క్రీడాకారులకు రాత పరీక్ష లేకుండా 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్‌తో ఉద్యోగాలు కల్పించడమే దీనికి నిదర్శనమని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మెగా డిఎస్‌సిలో భాగంగా స్పోర్ట్స్ కోటా కింద 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించిందని వెల్లడించారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ మోడల్, ఏపీ రెసిడెన్షియల్, ట్రైబల్, సోషల్ వెల్ఫేర్ విద్యాసంస్థల్లో ఉద్యోగాలు భర్తీకానున్నట్లు వివరించారు. దరఖాస్తుల స్వీకరణకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించిందని, నుంచి మే 31వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉందని తెలిపారు. క్రీడాకారులకు అందుబాటులో sports.ap.gov.in/sportsdsc.apcfss.in వెబ్‌సైట్లు ఉంటాయని అన్నారు. సీనియర్ క్రీడా విభాగం మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ, రాష్ట్ర స్థాయి ఫైనల్ కమిటీల ద్వారా తుది జాబితాని పాఠశాల విద్యాశాఖకు నియామక ఉత్తర్వులు కోసం సమర్పిస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డిస్ట్రిక్ట్ అండ్ జోనల్ వారీగా కేటాయించబడిన పోస్టుల వివరాలను ఆయన విడుదల చేశారు.



## భారీ వాహనాల ప్రవేశానికి ఆంక్షలు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి పునః ప్రారంభం కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగా భారీ వాహనాలను విజయవాడలోకి ప్రవేశించకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో పోలీసులు హెవీ వాహనాలు విజయవాడ సిటీలోకి ప్రవేశించకుండా ట్రాఫిక్‌ను మైలవరం వైపు దారి మళ్ళించారు. భారీ వాహనాలు పెరగడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో ఐబిఎం భాగస్వామ్యం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** రాజధాని నగరం అమరావతిలో నిర్మించబడుతోన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌లో భాగంగా క్వాంటం కంప్యూటింగ్ పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయని టాటా సంస్థ ప్రతినిధి కె.అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెక్ పార్క్ అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ అయిన 156-క్యు బిట్ హెరాన్ క్వాంటం ప్రాసెసర్‌తో ఐబిఎం క్వాంటం సిస్టమ్ టూ ఇన్‌స్టాలేషన్ ద్వారా నడుపబడుతుందన్నారు. భారత పరిశ్రమ, విద్యారంగం దేశంలోని అత్యంత సవాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో సహాయపడే అల్గారిథమ్‌లు, అప్లికేషన్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఐబిఎంతో భాగస్వామ్యం కుదుర్చుకుందని తెలిపారు.

# నేటి నుంచి క్రికెట్ టోర్నీ

**ప్రజాశక్తి - వత్సవాయి :** మండల కేంద్రమైన వత్సవాయిలో జిల్లా పరిషత్ హై స్కూల్లో 3వ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆటల పోటీలకు క్రీడా ప్రారంభకులు స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వ్యవహరిస్తారన్నారు. క్రీడా సహాయకులుగా వత్సవాయి ఎస్ఐ ఈ ఉమామహేశ్వరరావు, పీడీ మార్కపూడి బాబూరావు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల నుంచి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి వత్సవాయి మండల చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ దారెల్లి చిరంజీవి 40,016, ద్వితీయ బహుమతి జనసేన వత్సవాయి 30,016, ద్వితీయ బహుమతి ఏసుబాబు జానకోటయ్య మెమోరియల్ రిటైర్డ్ పోస్ట్మాస్టర్ 20,016, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తప్పక హాజరు కావాలని ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను చేయాలని యాజమాన్యం క్రికెట్ టోర్నమెంట్ టీం కోరారు.

## నేలరాలిన మామిడి

**ప్రజాశక్తి - వత్సవాయి :** వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల్లో శుక్రవారం అర్ధ రాత్రి వీచిన గాలులకు మామిడి చెట్లకు ఉన్న కాయలు నేల రాలిపోయాయి. ప్రతి చెట్టు నుండి సుమారు 75శాతం మామిడికాయలు రాలిపోయినట్లు కౌలుదారులు ఆందోళన చెందుతున్నారు. లక్షల్లో కొని, ఎరువులు వేసి, నీళ్లు పెట్టి, పూత పింద రాలకుండా మందులు కొట్టి కాయలను కాపాడుకుంటే ఈ అకాల వర్షాల వల్ల, గాలి దుమ్ము వల్ల, ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోవడంతో తీవ్ర నష్టానికి గురవుతున్నావని కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తుంటే ఈ తుఫాను వల్ల నష్టం వాటిల్లుతుందని పేర్కొంటున్నారు. రైతు దగ్గరికి వెళ్లి కౌలు ధర తగ్గించుకున్న తగ్గించే పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు. దీంతో కౌలు రైతులకు నష్టం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహాయాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు.

## వాచ్‌మన్ అనుమానాస్పద మృతి

**ప్రజాశక్తి - తిరువూరు :** మండలం, కాకర్ల శివారు రామన్నపాలెంలోని స్నేహా పౌల్ట్రీఫారంలో గురువారం రాత్రి వాచ్‌మెన్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి గ్రామానికి చెందిన గద్దల ఎర్రయ్య (55) 6 నెలల నుండి పౌల్ట్రీఫారంలో రాత్రి కాపలా ఉంటున్నాడు. ఎత్తులో ఉన్న మెట్లపై కూర్చునప్పుడు నిద్ర వచ్చిన క్రమంలో తుల్లిపడి కింద పడటంతో తలకు గాయమై మృతిచెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు ఎర్రయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.




## శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి మందిర వార్షికోత్సవం

**విజయవాడ :** విజయవాడ, సీతారాంపురం, శ్రీనివాసరావు వీధిలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి మందిర తృతీయ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. మందిర ట్రస్ట్ సభ్యులు ఊటుకూరి రామకృష్ణారావు, కన్యాకుమారి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మందిర ప్రధానార్చకులు వేణుగోపాల కృష్ణామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేతా శ్రీనివాసుల కల్యాణం ఘనంగా జరిపించారు. కల్యాణ వేడుకలో యాత్రికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని మరోసారి మోసం చేయొద్దు

**సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ సత్యబాబు**



**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రాజధాని నిర్మాణానికి రెండోసారి శంకుస్థాపన కార్యక్రమాలకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదేళ్లుగా ఆంధ్ర రాష్ట్రానికి చేసిన మోసాన్ని మరోసారి పునరావృతం చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక హోదా ఇవ్వాలని పలుడిమాండ్లతో కూడిన బహిరంగ లేఖను 50వ డివిజన్ సిపిఎం నాయకులు విడుదల చేశారు. విభజన చట్టం హామీలు అమలు చేయాలని రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి నిధులు కేటాయించాలని, పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా పూర్తి చేయాలని, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేటుని ఆపాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విడుదల చేసింది. ఈ బహిరంగ లేఖను శుక్రవారం 50వ డివిజన్‌లో స్థానిక పెద్దలతో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె చిన్నబాబు, బ్రహ్మాజీ, శ్రీనివాసు, ఆష్టర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## నృత్య కళార్చన

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** సనాతనధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు కనకదుర్గమ్మ నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం కూచిపూడి నృత్యప్రదర్శన ఏర్పాటు చేశారు. విజయవాడ నగరానికి చెందిన నృత్య విద్యార్థులు నృత్య కళార్చన నిర్వహించారు. నృత్యగురువు బిహెచ్ భవానీ ఆధ్వర్యంలో నృత్య విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలకు 17 మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. తాండవ నృత్య కరీ గజానన అంటూ గణేషుని కీర్తనతో నృత్యం ఆరంభించి, జయ జయ దుర్గే అంటూ దుర్గమ్మను కీర్తిస్తూ భక్తి కీర్తనలకు అనుగుణంగా నృత్యాభి నయం చేశారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందజేశారు.

## బుద్ధాను కలిసిన విశాఖ నగర మేయర్

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** నూతనంగా ఎంపికైన విశాఖపట్నం నగర మేయర్ పిళ్లా శ్రీనివాస్ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నను ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పలుచోట్ల 'కిశోర వికాసం 2.0'

**ప్రజాశక్తి - విజయవాడ :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'కిశోర వికాసం 2.0' వేసవి శిబిరం కార్యక్రమం విజయవాడ అర్బన్ ప్రాజెక్టుల్లోని అన్ని సచివాలయాల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిడిపిఓ జ్యోత్స్న మాట్లాడుతూ కిశోర వికాస 2.0 వేసవి శిబిరం కార్యక్రమాన్ని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఉద్యోగులు, సిబ్బంది విజయవంతం చేయాలని కోరారు. ఈ వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు 12 సెషన్ల రూపంలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్‌గా నడిపిస్తారన్నారు. కమిటీలో అంగన్వాడీ కార్యకర్తలు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు, ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ భాగస్వాములవుతారన్నారు. తొలి రోజు కార్యక్రమంలో బాలికల పరస్పర పరిచయం, లక్ష్య స్థిరీకరణ అంశాలపై దిశానిర్దేశం చేశారన్నారు. ఐదో సెక్టార్ పరిధిలోని సింగ్‌నగర్, కొత్త రాజరాజేశ్వరి పేట, అయోధ్య నగర్ వంటి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ నిర్వహుకులు శారద, సూపర్‌వైజర్ శివ దుర్గా భవాని, గజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** కిషోర్ బాలల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని ఐసిడిఎస్ తిరువూరు ప్రాజెక్టు అధికారి జి.సత్యవతి అన్నారు. కిశోరి వికాసం 2.0లో భాగంగా గ్రామస్థాయిలో యుక్త వయసు బాలికల వేసవి ప్రత్యేక శిబిరాల నిర్వహణపై అవగాహన ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చిన కారణంగా కిషోర్ బాల బాలికలు వేసవి ఎండల్లో బయట తిరుగుతూ తమ సమయాన్ని వృథా చేసుకోకుండా ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకు ఆయా అనుబంధ శాఖల సిబ్బందితో కలిసి వివిధ కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్యం విద్య వైద్యం శారీరక మానసిక వికాసంపై ఆయా గ్రామాల్లోని మహిళా పోలీసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్‌తో కలిసి సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనుబంధ శాఖల సిబ్బంది కూడా కిశోర బాలబాలికల శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడి కార్యకర్తలతో కలిసి చర్చా గోష్టులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, కార్య కర్తలు పాల్గొన్నారు. **వత్సవాయి :** బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిల్లకల్లు సిడిపిఓ లక్ష్మీ భార్గవి అన్నారు. పెనుగంచిప్రోలు 12వ అంగన్వాడీ సెంటర్లో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మహిళ ఉన్నత శిఖరాలకు ఎదిగేంతవరకు ఇష్టంతో చదివి ముందుకెళ్లాలని అన్నారు. చదువు, జ్ఞానం, తెలివితేటలు, భవిష్యత్తు నిస్తుందని సమాజంలో ఎలా నడవాలో నేర్పుతుందని అన్నారు. సూపర్వైజర్ ఉషా రాణి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం ప్రోగ్రాం పెనుగంచిప్రోలు 12వ అంగన్వాడీ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికలు 11 నుంచి 18 సంవత్సరాల బాలికలతో కిషోర్ వికాసం పుస్తకాల ఆవిష్కరణ, పరిచయ కార్యక్రమం డాన్స్ కార్యక్రమం కిషోర్ వికాసం వీడియో పరిచయం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.

విజయవాడలో...



తిరువూరులో...



వత్సవాయిలో...





ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్‌విఎస్

## తిరు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికావిష్కరణ

**ప్రజాశక్తి మైలవరం :** ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ స్వామివారి వైశాఖ మాస తిరు కళ్యాణ మహోత్సవాల ఆహ్వాన శుభ పత్రికను దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, పాలకమండలి చైర్మన్ ఎస్‌వి.సుధాకర్‌రావు తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామివారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 11న రాత్రి 8 గంటల నుండి స్వామివారి తిరుకళ్యాణం, 12న రాత్రి 8 గంటల నుండి శ్రీ స్వామివారి రథోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 7న స్వామిని పెండ్లి కుమారుడిని, అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేయటంతో, రాత్రి 7 గంటలకు గజవాహనంపై గ్రామోత్సవంతో ప్రారంభమై 14న ఉదయం 9 గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం, రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీ పుష్పయాగంతో కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయన్నారు. యాత్రికులు తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్‌విఎన్ నివృత్‌రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నటరాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాబురావు పాల్గొన్నారు.

## యోగా ఏషియన్ గోల్డ్ మెడలిస్టుకు అభినందన

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** భారతదేశం తరపున ఢిల్లీలో ఇటీవల జరిగిన రెండో ఆసియన్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్‌ను పొందిన విజయవాడకు చెందిన బాల శిరీషకు జగ్గయ్యపేట పట్టణంలో లైన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట సమావేశం మందిరంలో స్థానిక గాయత్రి మహిళ యోగ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ రాజగోపాల్ తాతయ్య పాల్గొని బాల శిరీషను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థ సూర్య యోగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కరణం లుగేంద్ర పిళ్ళై, జగ్గయ్యపేట పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ స్ఫూర్తి బోధనలు పాటించాలి

**ప్రజాశక్తి - వత్సవాయి :** శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి 85వ జయంతి వేడుకలు పెనుగంచిప్రోలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి పుట్టినరోజు నుండి క్రొత్త సంవత్సరం మొదలవుతుందని విషయాన్ని గ్రహించి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ జీవితాన్ని సఫలం చేసుకోవాలన్న గురుదేవుల సూచనలు అందరూ పాటించాలని అన్నారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రాణ యామం, యోగాసనాలు వేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ గురుదేవులు రచించిన గ్రంధాలు వాటి విశిష్టతను వివరించారు పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ గురుదేవులతో తనకున్న అనుబంధాలను నెమరు వేసుకున్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సీనియర్ యోగ ఇన్స్ట్రక్చర్ ప్రతాప్ రచించిన యోగ స్ఫూర్తి సృష్టకాన్ని ఆవిష్కరించి ఆయనకు ఘనంగా సత్కరించారు.

## ప్రతిష్టా మహోత్సవాలు

**ప్రజాశక్తి - వత్సవాయి :** మండలంలోని సుబ్బాయి గూడెం గ్రామంలో వేంచేసి యున్న భావనారాయణ స్వామి, ఆంజనేయ, కాశీ విశ్వేశ్వర స్వామి, నాగేంద్ర స్వామి, శిఖర బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామానికి చెందినవారు హాజరై ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# వర్షం బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** మండలంలోని శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం, గాలి దుమ్ముతో దెబ్బతిన్న ఇళ్లు , కల్లాల్లో తడిసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను, దెబ్బతిన్న ఇండ్లను నష్టాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గాలి, వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను, షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డు సమీపంలో గల ఆటోనగర్‌లో కల్లాలలో తడిసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను సిపిఎం నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, జె.వెంకటరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేర్ మహమ్మద్ పేట, మోడల్ కాలనీలో ఇళ్లపై నిర్మించిన రేకుల షెడ్లు అమాంతం రేకులు లేచిపోయి వేరే ప్రాంతంలో పడిపోయాయని రాత్రి కావడంతో ఎవరూ లేని కారణంగా ప్రాణనష్టం లేదన్నారు. అసలే గిట్టుబాటు ధర లేక పెట్టుబడి ఎక్కువై నష్టాల బారిన పడుతున్న రైతన్నలకు అకాలంగా కురిసిన వర్షం వల్ల రైతులు నష్టాల బారిన పడాల్సి వస్తుందని అసలే మూలిగే నక్కపై తాటికాయ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పడ్డ చందంగా రైతుల పరిస్థితి దాపురించిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి తడిసిన పంటలను కొనుగోలు చేయాలని, మామిడి రైతులు సైతం అకాల వర్షం, గాలి దుమ్ములతో మామిడి కాయలు నేల రాలటంతో మామిడి రైతు దివాలా తీశారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి బాధితులకు నష్టపరిహారం చెల్లచాలని కోరుతూ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

## చెట్టు విరిగిపడి వ్యక్తికి గాయాలు

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని ఎన్ఎస్‌పి గేటు పక్కన గల పోతుపాక సుబ్బారావు ఇంటిపై శుక్రవారం తెల్లవారుజామున ఆకాల వర్షం, ఈదురు గాలులకు ఇంటి పక్కన గల జామాయిల్ చెట్టు రేకుల ఇంటిపై పడి ఇంట్లో నిద్రపోతున్న సుబ్బారావు చేతిపై పడి గాయాలయ్యాయి. రెండు రోజులు క్రితం సుబ్బారావు కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పేదవాడైన సుబ్బారావును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న విఆర్ఒ కనకమ్మ హుటాహుటిన సంఘటన స్థలం వద్దకు వచ్చి వివరాలు తెలుసుకొని పై అధికారులకు సమాచారం అందిస్తానని తెలిపారు. విష్ణు ప్రియనగర్‌లో గల ప్లే, ఫిట్ నెట్‌బాల్ క్రికెట్ కూలిపోయింది. షేర్ ముహమ్మద్ పేట గ్రామానికి చెందిన నలుగురు నిరుద్యోగ యువకులు 18 లక్షలు పెట్టి నెట్ బాల్ క్రికెట్ నిర్మించారు. ఈ ఈదురుగాలుల వల్ల పడిపోయిన నెట్‌బాల్ వల్ల సుమారు



చెట్టు విరిగిపడిన ఇంటిని పరిశీలిస్తున్న నాయకులు

10 లక్షల వరకు నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు ప్రమాదం జరిగిన ఆయా ప్రదేశాలను పరిశీలించి బాధితులను ప్రమాదం జరిగిన తీరు, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

## బావిలో పడి రైతు దుర్మరణం

**ప్రజాశక్తి - వత్సవాయి :** వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు రైతు పడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు ఆ గ్రామానికి చెందిన కర్నాటి నవీన్ కుమార్ (45) సుబాబుల్ తోటలో గడ్డి బాగా పెరగటంతో గడ్డి మందు కొట్టేందుకు వెళ్ళాడు గడ్డి మందు కొడుతున్న సమయంలో నీళ్ల కోసం బావి వద్దకు వెళ్లి నీటిని తోడుతుండగా కాలుజారి ప్రమాదవ శాత్తు బావిలో పడిపోయాడు. నీళ్ల కోసం వెళ్లిన నవీన్ ఎంతసేపటికి రాకపోయేసరికి స్థానికులకు అనుమానం వచ్చి బావి వద్ద చూడగా కనిపించలేదు బావిలోకి దిగి వెత కగా మృతదేహం లభ్యమైంది. భార్య లలిత కుమారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.ఉమా మహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గాయపడిన యువకుడు మృతి

**ప్రజాశక్తి - వత్సవాయి :** పెనుగంచిప్రోలు మునేటి కాజ్‌వే వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ ఎంఎస్‌కె అర్జున్ తెలిపారు. నాగాయలంక మండలం పోటుమీద ముప్పాళ్ల గోపాలకృష్ణ (23) విజయవాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

# రాజధానికి తరలిన శ్రేణులు



విస్సన్నపేట నుంచి బయలుదేరుతున్న బస్సు

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** ప్రజా రాజధాని అమరావతి కుల ప్రారంభ శంకుస్థాపన కార్యక్రమానికి మండలం నుంచి అన్ని గ్రామాల నుండి భారీగా కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన బస్సులను మండల అధికారులు ప్రారంభించారు. **జగ్గయ్యపేట:** అమరావతి తరలివెళ్తున్న బస్సులకు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీరాం చిన్నబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రథమ చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. **వత్సవాయి :** మండలంలోని అన్ని గ్రామాల నుండి అమరావతి పున ప్రారంభం మహోత్సవ కార్యక్రమానికి మండలం వత్సవాయి మండలం నుండి, పెనుగంచిప్రోలు మండలం నుండి భారీగా మహిళలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు అభిమానులు తరలి వెళ్లారు ప్రతి గ్రామానికి రెండు బస్సులు ఏర్పాటు చేయడంతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. చిత్తూరు రమేష్, సుభాష్, చెన్నా బాలకష్ణ, కిలారి చిన్ని, కిలారి సూర్యనారాయణ, డబ్బాగుపల్లి పెంటేల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, మల్లెల శివప్రసాద్, మన్న నారాయణ, కర్నాటి రఘు, ఆదిమల రమేష్ బాబు, నందమూరి బాలకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు. **మైలవరం :** అమరావతి పున:శంకుస్థాపన సభకు మైలవరం నుండి భారీగా తరలి వెళ్లారు. స్థానిక ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం లంక లితీష్ ఆధ్వర్యంలో బస్సులు, కార్లలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. **ఎ.కొండూరు :** అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు శుక్రవారం ఎ.కొండూరు మండలం నుండి సుమారు 40 బస్సుల్లో 2 వేల మందికి పైగా ప్రజలు తరలి వెళ్లారు.



రెడ్డిగూడెం నుంచి ద్విచక్రవాహనాలపై వెళ్తున్న కార్యకర్తలు

చీమలపాడులో బస్సులను తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, గంపలగూడెం మండల టిడిపి అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, మండల బీసీ నాయకులు, గ్రామ టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీడీవో సిహెచ్ చిన్నరాట్నాలు సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శులు, వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఆహార పదార్థాలు, శీతల పానీయాలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలం నుండి రాజధాని అమరావతి శంఖుస్థాపన కార్యక్రమానికి అధికార కూటమి పార్టీల శ్రేణులు, అధికారులు తరలివెళ్ళారు. టిడిపి సీనియర్ నాయకులు కె వి వి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు నాదెండ్ల చెన్నకేశవరావు, ఎంపిడిఓ టి కె వి రమణ తదితరులు నేతత్వంలో తరలి వెళ్లారు.. **నందిగామ :** నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు ఏపీ మార్క్ఫెడ్ ఛైర్మన్ కర్రతో బంగార్రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ మండల కష్ణకుమారి, కూటమి నేతలతో బస్సులను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జెండా ఊపి ప్రారంభించారు.

### ఆకలితో అలమటించాం : మహిళలు

**ప్రజాశక్తి - తిరువూరు :** అమరావతి పునర్ నిర్మాణానికి తరలివెళ్లిన మహిళలకు భోజనం సౌకర్యం లేకపోవడంతో మధ్యలోనే తిరుగు ప్రయాణం అయ్యారు. ఏ లోటులేకుండా చూసుకుంటామని అధికారులు చెబితే బస్సు ల్లో వెళ్ళామని కానీ ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ఆకలికి మలమలాడాల్సి వచ్చిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా మైలవరంలో భోజనం ఉందని చెప్పితే అక్కడ గంటల తరబడి ఉన్న భోజనం లేకపోవడంతో గొల్లపూడిలో ఉంటుందని చెప్పారని అక్కడకు వెళ్ళినా భోజనం లేదని చెప్పడంతో వెనక్కి వచ్చి ఇబ్రహీంపట్నంలో సొంత డబ్బులతో హోటల్లో భోజనం చేసి ఇంటికి రావాల్సి వచ్చిందని తెలిపారు. తిరువూరులో బస్సు ఎక్కినప్పుడు ఇచ్చిన మంచినీళ్ల బాటిల్లే తప్ప మిగిలిన సౌకర్యాలు ఏమి కల్పించలేదని చెప్పారు. ఒకపక్క ఎండ తీవ్రత, మరొక పక్క ఆకలి మంటతో అలమటించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మొత్తం తిరువూరు పట్టణంలో 17 బస్సుల్లో 735 మంది, రూరల్లో 48 బస్సుల్లో సుమారు 2,000 మంది అమరావతి పునర్ నిర్మాణానికి వెళ్లారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** సామాజిక చైతన్యం కలిగిన ఉద్యోగులు కార్మికులు తమ హక్కుల్ని పరిరక్షించుకోవడంతో పాటు కష్టాల్లో ఉన్న ప్రజలకు కూడా అండగా ఉండటానికి చట్టాలపై అవగా హన కలిగి ఉండడం ఎంతో మేలు చేస్తుందని కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ, కృష్ణా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని ఎల్ఐసి డివిజన్ కార్యాల యంలో ఉద్యోగులకు చట్టాల అమలు, హక్కుల సాధన పై అవగా హన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు యూనియన్ నాయకులు కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు.మే డే కార్యక్రమాల నిర్వహణ లో భాగం ఈ సదస్సును నిర్వహించగా ఉద్యోగులు , కార్మికుల హక్కులను, ప్రజల సంక్షేమాన్ని కాపాడేందుకు రూపొందించిన వివిధ చట్టాల నిబంధనలను విపులంగా వివరించారు. పేద ప్రజలుకు, ఉచిత న్యాయ సహాయాన్ని, సలహాలు అందిచటానికి న్యాయ సేవధికార సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు అందరికి సమానంగా అందేలా సంస్థ చేస్తున్న వివిధ కార్యక్రమాలు గూర్చి, త్వరిత గతిన న్యాయం అందిం చేదుకు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. యూనియన్ నాయకులు జి. కిషోర్ కుమార్, జె. సుధాకర్, డి. వాసు, రాజ శేఖర్, ఏ. శ్రీనివాస రావు, వై. స్వామి నాథ్, మాధుర్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## 150వ రోజుకు చేరిన దీక్షలు

**ప్రజాశక్తి- తాడేపల్లి :** తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 150 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎన్ సుబ్బారావు, ఎం గురవయ్య, ఏ విజయశ్రీ, ఎస్.కె ఇమాంబి, యు రమణ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, టి నాగేశ్వరరావు, బి అంకయ్య, కె ఆదినారా యణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 150 రోజుల నుండి కార్మికులు న్యాయంగా తమకు రావలసిన నష్టపరిహారం కోసం దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని అసంతృప్తి వ్యక్తం చేశారు. యాజమాన్యం తో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, ఈ శారమ్మ, వై యెహోషువ, టి దుర్గ భవాని, వై రమాదేవి, డి నాగమల్లేశ్వరి, ఎండి రహీమ్ తుల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకోవాలి

**ప్రజాశక్తి- తాడేపల్లి :** విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగాలని, అప్పుడే విజయం వారి సొంతమవుతుందని విద్యార్థి వికాసవాహిని సభ్యులు వి కేశవరావు చెప్పారు. శుక్రవారం తాడేపల్లి బైపాస్ రోడ్డు లోని అమరావతి ఐకాన్ లో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మరియు అమరావతి ఐకాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణితంలో మెలుకువలు, డాన్స్ శిక్షణలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని న్యూస్ పేపర్లు చదవటం ద్వారా విజ్ఞానం మరింత పొందవచ్చని సూచించారు. ఎంపీఎంసీ బాలోత్స వం కోశాధికారి గాది సుబ్బారెడ్డి మాట్లాడుతూ చరిత్రకు సంబంధించిన పుస్తక పఠనం ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ నిర్వాహకులు వై సుబ్బారావు, ఎం సుకుమార్ రెడ్డి, గణితం మాస్టర్ లెనిన్ బాబు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి వికాసవాహిని సభ్యులు

# అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు





**ప్రజాశక్తి - తాడేపల్లి :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా తాడేపల్లి సుందరయ్య నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు ) ఆధ్వర్యంలో స్థానిక బత్తుల రాజు భవన్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రెండు గంటల పాటు వందలాది మందిని కట్టిపడేశాయి. నాగులమ్మ... నాగులమ్మ... పలుగురాళ్ల... ఎర్రజెండా... ఎర్రజెండా ఎన్నియాలో పాటలకు నుత్య రూపకాలు స్థానిక ప్రగతి బాల విద్యాలయం బాలబాలికలతో పాటు మహిళలు అదుర్స్ అనిపించారు. మహిళలు ప్రదర్శించిన కోలాట ప్రదర్శనలు కార్యక్రమానికి హైలైట్ గా నిలిచాయి.సిహెచ్ నవ్య, మనస్విని, శ్రీ సుధా, లిఖిత, భరతనాట్యం, క్లాసికల్, సెమి క్లాసికల్ నత్య రూప కాలు అద్భుతంగా ప్రదర్శించారు. ఆరు సంవత్సరాల వయస్సు గల చందన శ్రీ పాప ప్రదర్శించిన కూచిపూడి నిత్యం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలు రాస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి కష్ణయ్య, ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎస్ వెంకట్రావు, నాయకులు ఆర్వి రాఘవయ్య, సిహెచ్ భుజంగరావు, బి శేఖర్, రవీంద్ర, శివ, ఎస్ గిరిజ, కే గడ్డన్న, ఎస్.కె బాషా, బి రామారావు, ఎల్ సత్యం, పి రామచందర్ రావు రావు, జ్యోతి, భ్రమరాంబ, అంజలి, శ్రీలక్ష్మి, ఈ అరుణ, చందు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి మంగళగిరి :** మంగళగిరి ఎయిమ్స్ ద్వారం వద్ద ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు వివి జవహర్లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యూనియన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు షేక్ కాజా, ప్రధాన కార్యదర్శి ఎం వి సుబ్బారావు, కోశాధికారి బి కోటేశ్వరరావు, యూనియన్ సభ్యులు జి దేవయ్య, సాదిక్, మౌలా సాహెబ్, రషీద్, వలి, షన్ను తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా మంచినీళ్లు బంద్

**ప్రజాశక్తి- తాడేపల్లి :** గత రెండు రోజులుగా తాడేపల్లి పట్టణంలోని పద్మశాలి బజార్, మున్సిపల్ కార్యాలయం మెయిన్ రోడ్, పోలీస్ స్టేషన్ వెనుక బజార్, యాదవ పాలెం తదితర ప్రాంతాలకు మున్సిపల్ టాపుల ద్వారా వెళ్తున్న మంచినీటి సరఫరా బంద్ అయింది. పైన పేర్కొన్న ప్రాంతాలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా మంచినీరు సరఫరా అవుతుంది. మోటార్ రిపేర్ రావడంతో ఈ పరిస్థితి నెలకొందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రికి మోటార్ రిపేర్లు పూర్తవుతాయని, ప్రాంతాలకు మంచినీరు సక్రమంగా అందించడం జరుగుతుందని ఇంజనీరింగ్ విభాగం అధికారులు వెంకటరెడ్డి తెలిపారు.

# ట్రాఫిక్ మళ్లింపు.. వాహనదారులు ఇక్కట్లు



**ప్రజాశక్తి- తాడేపల్లి :** రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటానికి ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి వస్తున్న సందర్భంగా తాడేపల్లిలో పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. మంగళగిరి వైపు నుండి వచ్చే అన్ని రకాల వాహనాలను తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద నుండి తాడేపల్లి పట్టణంలో గుండా విజయవాడ వెళ్లేందుకు బైపాస్ రోడ్డు వైపు మళ్లించారు. విజయవాడ నుండి ప్రకాశం బ్యారేజీ మీదుగా కేవలం ద్విచక్ర వాహనాలను మాత్రమే మంగళగిరి, తాడేపల్లి, అమరావతి వైపు అనుమతించారు. బ్యారేజిని పూర్తిగా పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. మంగళగిరి నుండి విజయవాడ వెళ్లే పాత జాతీయ రహదారిపై తాడేపల్లి వద్ద రాకపోకలు కు అనుమతి ఇవ్వక పోవడంతో వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ట్రాఫిక్ ను తాడేపల్లి ఊర్లోకి మళ్లించడంతో రైల్వే గేట్ వద్ద తీవ్ర ట్రాఫిక్ నెలకొని ఉంది. ఒక దశలో రైల్వే బ్రిడ్జి కింద నుండి వాహనాలు పెద్ద సంఖ్యలో వెళుతుంటావ్ వాహనాదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి ట్రాఫిక్ రూల్స్ అమలు దొరకటంతో అవసరాల కోసం పనుల మీద విజయవాడ వెళ్లే వాహనదారులు తీవ్ర అసౌకర్యాన్ని గురయ్యారు. 15 నిమిషాల్లో విజయవాడ చేరుకునే సమయ%శీ%, చుట్టూ తిరిగి రావటంతో గంట సమయం తీసుకుంటుందని వాపోయారు. అత్యవసర పనుల మీద విజయవాడ నగరం వెళ్లే అనేకమంది తమ అసంతృప్తి వ్యక్తం చేశారు.


**ప్రజాధనం దుర్వినియోగం**


ఒకపక్క రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని ప్రభుత్వం చెబుతున్న మరోపక్క శుక్రవారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు ప్రజాధనం పెద్ద ఎత్తున దుర్వినియోగం అయింది అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. తాడేపల్లి పట్టణంలో డ్వాక్రా మహిళలను తరలించటానికి 20 ఆర్టీసీ బస్సులను వివిధ ప్రాంతాల్లో నిలుపుదల చేశారు. గురువారం రాత్రికి వారికి నిర్దేశించిన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేశారు. విశాఖ, పశ్చిమ, తూర్పుగోదావరి, నెల్లూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులను తాడేపల్లి, మంగళగిరి ప్రాంతాలకు తరలించారు. గుంటూరు, కష్ణాజిల్లా లకు సంబంధించి ఆర్టీసీ డిపో బస్సులను పైన పేర్కొన్న జిల్లాలకు పంపించారు. దీనివల్ల లక్షలాది రూపాయలు ( డీజిల్ కోసం ) ఖర్చవుతుందని ఆర్టీసీ డ్రైవ రులు ప్రజాశక్తి ముందు వాపోయారు. ఏ జిల్లా బస్సు లు ఆ జిల్లాలోని వినియోగించినట్లయితే ఆయిల్ ఖర్చు తగ్గి, తమకు ట్రావెలింగ్ వారం కూడా తగ్గుతుందని చెబుతున్నారు. విశాఖ లాంటి దూర జిల్లాల నుండి వచ్చిన తాము ఇక్కడనుండి ప్రజలను బహిరంగ సభ జరిగే ప్రాంతం తీసుకెళ్లి, మరల వారి వారి ఇళ్ల సమీపంలో అధికారులను నిర్దేశించిన పాయింట్లు దించి, మరల తాము 400 కిలోమీటర్లు దూరం వెళ్లవలసిన రావటంతో లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయ్యే మాట వాస్తవమేనని వారిలో వారు మాట్లాడుకుంటున్నారు.
ఆర్టీసీ బస్సులతో పాటు తాడేపల్లి పట్టణం మరియు మండలంలోని వివిధ పాఠశాలల బస్సులను కూడా బహిరంగ సభ దగ్గర పెద్ద ఎత్తున ప్రజలను తరలించడానికి వినియోగించారు. అయితే మధ్యాహ్నం ఒంటిగంట సమయాన్ని కూడా తాడేపల్లిలో కొన్ని బస్సులు ఖాళీగానే దర్శనం ఇచ్చాయి. డ్వాక్రా మహిళలు మీటింగ్కు రాకపోతే లోన్లు రావని బెదిరించి మరి మీటింగ్ తీసుకెళ్లినట్లు చెబుతున్నారు.

## ప్రధాని సభకు తరలిన టిడిపి శ్రేణులు



**ప్రజాశ క్తి - తాడేపల్లి :** శుక్రవారం అమరావతి పునర్నిర్మాణ సభకు తాడేపల్లి నుండి టిడిపి పార్టీ శ్రేణులు, డ్వాక్రా మహిళలు తరలి వెళ్లారు, తాడేపల్లిలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు జండా ఊపి బస్సులను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న ఈ సభకు ప్రజల నుండి అనూహ్య స్పందన వ్యక్తం అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ మురళి, ఏ కుసుమ, ఎస్ కిరణ్, ఎం పుల్లారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


బహిరంగ సభ వేదికపై ప్రధాని, సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి లోకేష్, కేంద్రమంత్రులు


బహిరంగ సభ గ్యాలరీలో మంత్రులు కెపి.సారథి, టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు


సభలో పెడన, గుడివాడ, పామర్రు ఎంఎల్‌ఎలు కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి


అమరావతిలో ప్రధాని నరేంద్ర మోడీకి ఎంఎల్‌ఎ మండలి బుద్ధ ప్రసాద్‌ను పరిచయం చేస్తున్న సిఎం చంద్రబాబు


సభకు హాజరైన జనం


సభలో పచ్చని కండువాలు గాలిలో ఊపుతున్న రాజధాని ప్రాంత ప్రజలు

# అమరావతి రాజధాని సభ దృశ్యాలు



బస్సుల వద్ద ఆహారం పంపిణీ


సభలో బస్సులో తరలివెళుతున్న కూటమి శ్రేణులు


విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలుకుతున్న ఎంపి కేశినేని శివనాథ్


రాజధానికి భారీ సంఖ్యలో వచ్చిన బస్సులు



సభలో బస్సులో తరలివెళుతున్న కూటమి శ్రేణులు


విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలుకుతున్న ఎంపి వల్లభనేని బాలశౌరి



సభకు తరలివెళుతున్న ప్రజల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం


అమరావతిలో ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద మంత్రులు


విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలుకుతున్న ఎంఎల్‌ఎ యార్లగడ్డ వెంకట్రావు, ఎంఎల్‌సి పంచుమర్తి అనురాధ

## నీట్ యుజి-2025 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాశక్తి-గన్నవరం** : స్థానిక వియస్ సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ , గన్నవరంలో మే 4న నీట్ యుజి- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఎంబిబియస్, బిడిఎస్ ఆడ్మిషన్ లకు సంబంధించి జరిగే ప్రవేశ పరీక్షలకు 480 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకూ ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ నిర్ణిత సమయంలో హాజరు కాగలరని , నిర్ణిత సమయం తరువాత ఒక నిమిషం ఆలస్యమైన అనుమతివ్వరని తెలియజేశారు. నిర్ణిత సమయంలో సెంటర్‌కు చేరుకొనునట్లు ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సూపర్నిడెంట్ కుమారి. ఎన్ యానీమాథ్యూస్ , డిప్యూటీ సెంటర్ సూపర్నిడెంట్ డా? కంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటితొట్టెల ఏర్పాటు

**ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం మండలంలోని 21 గ్రామపంచాయతీలో పశువుల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి మేరీ శుక్రవారం తెలిపారు. ఇప్పటికే 13 గ్రామపంచాయతీల్లో తొట్టెల నిర్మాణం పూర్తయిందని, ఎనిమిది గ్రామాల్లో నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద తొట్టెల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. పంచాయతీల ఆధ్వర్యంలో తొట్టెల్లో నీరు నింపడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలం దష్ట్యా పశు పోషకులకు నీటి అవసరాలు తీర్చడం కోసం వీటిని అందుబాటులోకి తెచ్చామన్నారు. పశు పశువులు దీనిని గమనించి నీటి తొట్టెలను ఉపయోగించుకొని పశువుల తాగునీటి అవసరాలు తీర్చుకోవాలని అన్నారు. పశు గ్రాసం కూడా అందుబాటులో పెడుతున్నట్లు చెప్పారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**ప్రజాశక్తి-కంకిపాడు** : కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోరంకి, కానూరులోని అంగనవాండి కేంద్రలలో ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్.రాణి పాల్గొన్నారు. అనంతరం ఆమె కిశోర దశలోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, బాలికల అక్రమ రవాణ గురించి పిల్లలకు వారి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంతో ఐసిడిఎస్ కంకిపాడు ప్రాజెక్ట సీడీపీఓ బేబీ సుకన్యా, సూపర్వైజర్ జి.విజయలక్ష్మి, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# 5న వ్యవసాయ కార్మికుల సమస్యలపై ధర్నా

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్** : వ్యవసాయ రంగంలో పంటల సాగు మొదలు దిగుబడులు చేతికొచ్చే వరకు కార్మికులది ముఖ్యపాత్రగా ఉండగా నేడు ఆ కార్మిక వర్గం చేతి నిండా పని లేక పొట్ట చేత పట్టుకుని వలసలు పోవాల్సి వస్తుందని కృష్ణా జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు శీలం నారాయణరావు వాపోయారు. గొడుగు పేట మధుసూదన్ రావు శ్రామిక భవనం వద్ద శుక్రవారం సాయంత్రం వ్యవసాయ కార్మిక సమస్యలపై చేపట్టనున్న పోరుబాట గురించి పాత్రికేయులతో మాట్లాడారు. నేటికి 70 శాతం మంది వ్యవసాయ కార్మికులు తమ శారీరక శ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ రంగంలో నూతన యంత్రాలు రావడం వలన యాంత్రికరణ పెరిగి పనులు కోల్పోతున్నారన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా వ్యవసాయ కార్మికులకు పని కల్పించకుండా ప్రభుత్వం అధికారులు కుమ్మక్కై యంత్రాల ద్వారా పనులు చేయించి ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లుకు దోచిపెడుతున్నారు.



మాట్లాడుతున్న శీలం నారాయణరావు

వ్యవసాయ కార్మిక శ్రామిక పేద వర్గాల పక్షాన మే నెల ఐదో తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా మండల కార్యాలయాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చామన్నారు. ఈ ధర్నా కార్యక్రమాల్లో ఉపాధి కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# వేసవి దుక్కులతో భూసారం పెరుగుదల



**ప్రజాశక్తి-మోపిదేవి** : మొండి వేసవిలో భూమిని బాగా కలియు దున్నటం వలన రైతులకు ఎంత మేలు కలుగుతుందని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కే సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం మోపిదేవిలో వేసవి దుక్కిలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల ,విద్యార్థులు తమ గ్రామీణ కషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో చేయవలసిన లోతు దుక్కులు గురించి మట్టి నమున సేకరన గురించి వివరించారు. లోతు దుక్కులు చేయడం వల్ల భూసారం పెరుగుతుందని ,నేలలో తేమా నిలుపుకునే సమర్ధ్యం భూమిలో దాగి ఉండే చీడ పురుగులు అంతమవుతాయని అన్నారు. ఎస్ఎంఎస్. పంట ఉత్పత్తి డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతు మట్టి నమూనా తీసి పెద్దతుల గురించి వారి ఉపయోగాల గురించి వివరించారు. క్షేత్ర ప్రదర్శన ద్వార విద్యార్థినులు చూపించారు. కెవికె. శాస్త్రవేత్తలా అద్వర్యంలో విత్తన శుధి చేసిన కంధ గద్దలను రైతు సురేష్ పొలంలో నాటడం నాటారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో ఎస్ఎంఎస్. వ్యవసాయం విస్తరణ డా.బి.నవీన్, అభ్యుదయ రైతులు, విద్యార్థినీలు పాల్గొన్నారు..

# ప్రతి వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఇ-ఆడిట్ నిర్వహించాలి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : జిల్లాలో ప్రతి వ్యవసాయ సహకార పరపతి సంఘం ఈ ఆడిట్ మాత్రమే నిర్వహించాలని జిల్లా సహకార అధికారి కె.చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 సందర్భంగా జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల ఆడిటర్స్‌కు సంఘ ఆడిట్ పై శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ హాలులో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ వ్యవహారాలు సంపూర్తిగా కంప్యూటరైజేషన్ చేసినందున ఈ ఏడాది ఏప్రిల్ 1 తేది నుండి మాన్యువల్ రికార్డుతో సంబంధం లేకుండా ఈ - పిఏసీఎస్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున 2024-25 సంవత్సరానికి సంఘ వ్యవహారాలు ఈ - ఆడిట్ నిర్వహించాలన్నారు. ఆప్కాబ్ ఆడిట్ టీం మాస్టర్ ట్రైనర్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్స్ కోటేశ్వర రావు, శివశంకర రెడ్డి, జైసుదాసు, రవికుమార్,





మాట్లాడుతున్న కె.చంద్రశేఖర్‌రెడ్డి

సీనియర్ ఇన్ స్పెక్టర్ గౌస్ లు ఈ ఆడిట్ పై అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో కె డి సి సి బ్యాంకు ముఖ్య కార్యనిర్వణాధికారి శ్యాం మనోహర్, మచిలీపట్నం విభాగ సహకార అధికారి పి.రాము, గుడివాడ విభాగ సహకార అధికారి అలంకార్‌లు ఎస్ఓపి లోని అంశాలపై అవగాహన కల్పించారు.

## ఒంటికాళ్లపై సిహెచ్‌ఒల నిరసన

**ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : మచిలీపట్నం జిల్లా కార్యాలయం ధర్నా చౌక్‌లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సిహెచ్ఒ లు ఒంటికాళ్లపై ప్రదర్శన చేస్తూ శుక్రవారం తమ నిరసన తెపారు. గత ఐదో రోజులుగా సిహెచ్ వోలు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఓలు సమ్మెను కొనసాగించడంతో గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలకు బ్రేక్ పడింది. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందకపోవటంతో రోగులు, వద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నారు. మంత్రి నారా లోకేష్ గతం లో ఎన్నికల సమయం లో సిహెచ్ఓ లకు ఇచ్చిన్న హామీనీ నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన సిహెచ్‌ఓలు పాల్గొన్నారు.



ఒంటికాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న దృశ్యం

## ఎంఎల్‌ఎ చింతమనేని భోజనాలు ఏర్పాటు

**ప్రజాశక్తి-గన్నవరం** : అమరావతిలో ప్రధాన మంత్రి మోదీ పర్యటనకు అమరావతికి వేలాదిగా తరలి వెళ్లిన కూటమి శ్రేణులకు గన్నవరం వద్ద గల ఎస్‌యం కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం భోజన ఏర్పాట్లు చేశారు. వేసవి దష్టా తాగునీరు , శీతల పానియాలు కల్పించారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. స్వయంగా భోజనాలు వడ్డిస్తూ, మరోవైపు శీతల పానీయాలు అందిస్తూ ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అభిమానాన్ని చూరగొన్నారు.

## ప్రోటోకాల్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జెసి

**ప్రజాశక్తి - గన్నవరం** : : గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ప్రోటోకాల్ ఏర్పాట్లను కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫరీన్ జైద్, కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ, ఉయ్యూరు కొవ్వూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, రాణి సుస్మిత, ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి షేక్ షాహిద్ బాబు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎంకేఎల్ రెడ్డి, గన్నవరం ఎయిర్పోర్ట్ ఆపరేషన్స్ హెడ్ వినీత్ కుమార్, సహాయ మేనేజర్ శ్రీలేఖ పర్యవేక్షించారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) ఉన్నతాధికారులు, కష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రధానమంత్రి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతిలో జరిగిన ప్రత్యక్ష కార్యక్రమాన్ని వారు వీక్షించేందుకు వీలుగా వెయిటింగ్ హాల్లో టీవీలను ఏర్పాటు చేశారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వెండి నాగపడగ బహూకరణ

**ప్రజాశక్తి-మోపిదేవి** : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి వారికి గుంటూరు జిల్లా, కొల్లూరు మండలం, యాదవపాలెం గ్రామస్తులు డొక్కు శివ సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకుని కానుకలు సమర్పించారు. స్వామివారికి భక్తితో 525 గ్రాములు బరువు కలిగిన వెండి నాగ పడిగ (సుమారుగా 65 వేల రూపాయలు ) స్వామివారికి కానుకగా ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావుకి అందజేసినారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై రామిరెడ్డి రాజీలేని పోరాటం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)** : ఉపాధ్యాయుల సమస్యల పై రాజీ లేని పోరాటం చేసిన నాయకుడు దాచూరి రామిరెడ్డి అని పలువురు యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. రామిరెడ్డి తొమ్మిదో వర్ధంతి కార్యక్రమం యుటిఎఫ్ జిల్లా కార్యాల యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, గౌరవాధ్యక్షులు జె లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి టి నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జె ప్రసాదరావు, ఎన్ శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె రంగనాథ్ పాల్గొన్నారు.



రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు